విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 12 నవంబర్ 2024 8 పేజీలు

అరచేతిలో వైకుంఠం

రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉందని సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్య రంగాలకు అరకొరగా నిధులు కేటాయింపు జరిగాయని ప్రతిపక్ష వామక్ష పార్టీలు విమర్శించారు. అన్ని వర్గాలకు సంక్షేమంతో కూడిన బడ్జెట్ అని టీడీపీ, జనసేన, బీజేపీలు వివరణ ఇచ్చాయి. సోమవారం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2,94,527 కోట్లతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేవలం 16700 కోట్లు మాత్రమే కేటాయించినప్పటికీ ఏ ప్రాజెక్టుకు ఎన్నికోట్లు కేటాయింపులు అనేది స్పష్టత లేదు. దీంతో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, గుండ్లకమ్మ, రామతీర్థం, సంఘమేశ్వరం ప్రాజెక్టులతో పాటు చిన్న, మధ్య తరహా ప్రాజెక్టుల పూర్తి ప్రశ్నార్థకంగా మారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో ప్రాజెక్టులు, యూనివర్శిటీ, ఇండస్ట్రియల్ కారిడార్, నిమ్జ్‌తో పాటు మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు తదితర అంశాలపై ఈ బడ్జెట్‌లో ప్రస్తావిస్తారని జిల్లా ప్రజానీకం భావించారు.

- బడ్జెట్‌పై పెదవి విరుపు
- 'వెలిగొండ'కు మళ్లీ నిరాశే
- ఉద్యోగ, ఉపాధికి అరకొర నిధులు కేటాయింపు
- కార్పొరేషన్లకు నిధులు ఎక్కడా ?
- బడ్జెట్‌పై వామపక్షాలు, వైసీపీ విమర్శలు
- సంక్షేమంతో కూడిన బడ్జెట్ అంటున్న అధికార పక్షం
- సూపర్‌సిక్స్ పథకాల అమలుకు నిధులెక్కడ ?

2,94,427.25 కోట్లు రెవెన్యూ లోటుగా చూపించగా ద్రవ్యం లోటు 1,02,048 వేల కోట్లు ఎలా పూడ్చుతారోనని చెప్పలేదని చెపుతున్నారు. అంటే ఇంత భారీ లోటును ప్రజలపై వివిధ రూపాల్లో పన్నులు విధించి ప్రజల నుంచి బలవంతంగా వసూలు చేసి ఆ లోటును భర్తీ చేసేందుకే కంకణం కట్టుకుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని భావించారు.

– విశాలాంధ్ర, ఒంగోలు : 3లో

మాటల గారడీ బడ్జెట్

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ మాటల గారేడీల బడ్జెట్. ప్రకాశం జిల్లా వాసుల ఆశలపై నీళ్లు చల్లిన బడ్జెట్. ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమానికి నిధులు కేటాయింపులు లేవు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలకు నిధులు ఎక్కడ? ఇళ్ల స్థలాలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు కేటాయింపునకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. ప్రాజెక్టుల నిర్మాణం ఎలా చేయాలో అర్థం కాని పరిస్థితి. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల ఆశా కిరణం వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం తిరిగి అటకెక్కే పరిస్థితి నెలకొంది. మహిళ శిశు సంక్షేమ శాఖ కు కేటాయించిన నిధులను చూస్తే ప్రతి మహిళకు ప్రతినెల రూ.15 వందలు పథకం లేనట్లుగా అర్థమవుతుంది. తల్లికి వందనం పథకం ప్రశ్నార్థకంగా మారింది.

–విశాలాంధ్ర, ఒంగోలు

ప్రజా సమస్యల పరిష్కారానికి
పోరాటం చేద్దాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ
- డిసెంబర్ 26న సీపీఐ శత వార్షికోత్సవాలు
- ఘనంగా నిర్వహిద్దాం
- సీపీఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర – బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కానికై పోరాటం చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన సోమవారం జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ముఖ్యఅతిథిగా మిగతా 2 లో ...

దస్త్రాలు మాయం

- జిల్లా పంచాయతీ కార్యాలయంలో దొంగలు
- ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం
- అవినీతి ఆరోపణలు ఉన్న ఉద్యోగి పనే అంటూ ఆరోపణలు

విశాలాంధ్ర బ్యూరో – బాపట్ల :

బాపట్ల జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలువైన దస్త్రాలు మాయం చేయటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాపట్ల, కర్లపాలెం మండలాల్లో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సమయంలో అవినీతి ఆరోపణలు రుజువై వేటు పడిన ఓ ఉద్యోగి జిల్లా పంచాయితీ కార్యాలయంలో ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టి తన అవినీతి కోటకు మార్గాన్ని సుగుమం చేసుకునేందుకు మరోకి ఉద్యోగికి సంబంధించిన విలువైన దస్త్రాలు మాయం చేశాడు. కార్యాలయంలో తన అవినీతి పనులకు అడ్డుగా ఉన్నాడని ఏలా అయినా అతనిపై ఆరోపణలతో ఉన్నతాధికారుల వద్ద ఇరికించాలని చూసి అతనే ఇరుక్కున పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో ఉన్న సిబ్బంది అంతా సాయంత్రం సమయంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణకు వెళ్లిన అనంతరం తనకు అడ్డుగా ఉన్నాడని భావించిన మరో ఉద్యోగి టేబుల్ ర్యాక్‌కు తాళం

వేసి ఉన్నా దాన్ని పగలగొట్టి ర్యాక్‌లో ఉన్న విలువైన దస్త్రాలను తీసుకుని వెళ్లిపోయాడు. ఈ విషయం మరో చిరుద్యోగి చూడటంతో విషయం బట్టబయలైంది. తన దస్త్రాలు చోరికి గురైయ్యాయని సంబంధిత ఉద్యోగి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళికి, జిల్లా పంచాయితీ అధికారి కె.ఎల్ ప్రభాకర్‌కు గత నెలలో లిఖిత పూర్వకంగా విన్నవించారు. కలెక్టర్ విచారణ చేయాలని ఆదేశించారు. దస్త్రాలు మాయం చేసిన విషయం ఆధారాలు అన్నీ ఉన్నా పిర్యాదు చేసి సుమారు 15 రోజులు గడుస్తున్నా విచారణ రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు అందిచంటలో ఉన్నతాధికారులు మీనమేషాలు వేస్తున్నారు. దస్త్రాలు దొంగిలిస్తూ ఆధారాలతో దొరికిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవటంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారని సంబంధిత శాఖ ఉద్యోగుల్లో తీవ్ర చర్చ జరుగుతుంది.

– దస్త్రాలు దొంగతనం చేసిన ఉద్యోగి గత చరిత్ర ఘనంగా ఉంది. బాపట్ల మండలం అడవి పంచాయితీ, కర్లపాలెం పంచాయితీలో కార్యదర్శిగా పనిచేసిన ఈ ఉద్యోగి దొంగ బిల్లులతో లక్షల్లో అవనీతికి పాల్పడ్డాడు. విచారణ చేసిన ఉన్నతాధికారులు మిగతా 2 లో ...

మహనీయుడు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్

విద్య ద్వారానే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయుడు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, వారి అడుగుజాడల్లో నేటి యువత ముందుకు నడవాల్సిన అవసరం ఉందని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సోమవారం మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆజాద్ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

– విశాలాంధ్ర, ఒంగోలు టౌన్ :

2లో

విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలి

ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు :

పదకొండు సంవత్సరాల వయస్సు లోపుగల బాలబాలికలకు ప్రకాశం జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మినీ బాడ్మింటన్ ఛాంపియన్షిప్స్ -2024ను ఒంగోలులోని లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమీలో సోమవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ కాసేపు క్రీడాకారులతో బాడ్మింటన్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ ఛాంపియన్షిప్‌లో ప్రకాశం, ఈస్ట్ గోదావరి, గుంటూరు,

అనంతపురం, చిత్తూరు, కృష్ణ, కడప, కర్నూల్, నెల్లూరు, శ్రీకాకుళం, విజయవాడ, వెస్ట్ గోదావరి, విశాఖపట్నం జిల్లాల నుండి బాలబాలికలు పాల్గొననున్నారు. ఇక్కడ గెలుపొందిన వారు నేషనల్ స్థాయిలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిగతా 2 లో ...

విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలి

(మొదటిపేజీ తరువాయి)

బాలబాలికల్లో క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ఈ ఛాంపియన్‌షిప్ ఎంతోగాను దోహదపడుతుందన్నారు. పిల్లల్లో ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో ప్రావీణ్యత సాధించేందుకు తల్లిదండ్రులు వారి పిల్లల్లో దాగి ఉన్న క్రీడా కౌశల్యాన్ని వెలికితీసేందుకు కృషి చేయాలని, క్రీడల్లో వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. బాల్యదశ నుండి ఆటలు ఆడటం, వ్యాయామాలు చేయుట వలన శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం చేకూరుతుందని, అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఆటలు ఓటమిని భరించే శక్తిని, కష్టాన్ని ఎదుర్కొన్నే ధైర్యాన్ని ఇస్తాయన్నారు. చిన్నారులు క్రమశిక్షణతో మెలగాలని, నిత్యము నేర్చుకునే తత్వాన్ని , పోటీతత్వాన్ని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల, గురువుల మాటలు చక్కగా వింటూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమస్థానంలో నిలిచిన వారికి రూ. 2000, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 1000 చొప్పున పోలీస్ శాఖ తరపున నగదు ప్రోత్సాహకం అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, బాడ్మింటన్ సెక్రెటరి అంకమ్మ చౌదరి, ప్రెసిడెంట్ ద్వారకానాథ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ డిసెంబర్ 26 సీపీఐ పార్టీ శత వార్షికోత్సవ వేడుకలను జిల్లాలోని గ్రామగ్రామన ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 18వ తేదీన జిల్లాలో ఉన్న ప్రతి సచివాలయాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ అర్జీలు అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో నిత్యం సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని తాగునీరు సాగునీరు లేక గ్రామీణ రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జేబీ శ్రీధర్, బావిరెడ్డి ప్రభాకర్ రావు, మేడా వెంకట్రావు, కేవిఎల్‌డీ ప్రసాద్‌లను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా పలువురిని జిల్లా కౌన్సిల్‌కు పలువురిని ఎన్నుకున్నారు. మామిడిబత్తుల ఆశోక్ బాపట్ల పట్టణ కార్యదర్శి ఏటిగిరి శ్రీనివాసులు, అద్దంకి నాగేశ్వరరావు (బీకేఎంయూ), జె.రత్నకుమారి, మేకల వెంకాయమ్మ (ఎన్.ఎఫ్.ఐ.డబ్లు) మేకల బిజిలిబాబు, దోమ రాజారెడ్డి (ఏఐవైఎఫ్) కాగిత ప్రశాంత్‌రాజు (విశాలాంధ్ర బ్యూరో)లను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు.

- జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు :

తన్నీరు సింగరకొండ (సీపీఐ జిల్లా కార్యదర్శి) తుమ్మల పూర్ణచంద్రశేఖర్ (అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి), చిరమల ప్రకాష్‌బాబు (చీరాల నియోజకవర్గ కార్యదర్శి), బక్కా వెంకట రామకృష్ణారెడ్డి (బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి), బందారు శ్రీనివాసరావు (వేమూరు నియోజకవర్గ కార్యదర్శి) బత్తుల శామ్యూల్ (ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి), జె.రత్నకుమారి (ఎన్.ఎఫ్.ఐ.డబ్లు), ఏటిగిరి శ్రీనివాసులు (వ్యవసాయ కార్మిక సంఘం), నంబూరి సత్యం (రేపల్లె)లను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు.

దస్త్రాలు మాయం

(మొదటిపేజీ తరువాయి)

ఇతడిని పలుమార్లు సస్పెండ్ చేశారు. తన బుద్ధికి పదును పెట్టి సస్పెండ్ విషయాన్ని నేటికి కూడా సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు కానివ్వలేదంటే ఏ స్థాయిలో పైరవీలు నడిపాడో అర్థమవుతుంది. దస్త్రాలు మాయం చేయటం అధికారులను మభ్యపెట్టడం ఈ ఉద్యోగికి వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ వెంకటమురళి జిల్లా పంచాయితీ కార్యాలయంలో మరో ఉద్యోగి సంబంధిచిన విలువైన దస్త్రాలు మాయం చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది. ఆ ఉద్యోగి విషయంలో అశ్రద్ధ వహిస్తే ముస్ముందు మరిన్ని అవినీతి కార్యాకలపాలు, అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని జిల్లాలోని పలువురు పంచాయితీ కార్యదర్శులు అభిప్రాయపడుతున్నారు.

మహనీయుడు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విద్య ద్వారానే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, వారి అడుగుజాడల్లో నేటి యువత ముందుకు నడవాల్సిన అవసరం వుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సోమవారం మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భముగా మరియు మైనారిటీల సంక్షేమ మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని సెయింట్ థెరిస్సా హైస్కూల్ ఆవరణము ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొని జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ వ్యక్తి అయినా, సమాజమైన అభివృద్ధి చెందాలంటే అది విద్యతోనే సాధ్యమౌతుందని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి శ్రీ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారని, వారి ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత శక్తి వంతమైన ఆయుధం విద్య అని అన్నారు. నేడు ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా చెప్పబడుచున్నదని, జిల్లాలో అక్షరాస్యతా శాతం 62 శాతం మాత్రమేనని, దాన్ని 100 శాతం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయడంతో పాటు తమ పిల్లలను కచ్చితంగా డిగ్రీ వరకు చదివించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుచున్నవని, వాటిని అరికట్టాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా జిల్లా యంత్రాంగం బాలికల విద్య పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. బాల్య వివాహాల రహిత ప్రకాశం జిల్లా లక్ష్యంతో విద్యకు అత్యంత ప్రాధ్యాన్యత ఇస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయడం జరుగుచున్నదన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల పాటు విద్యా శాఖా మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ని, వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు.

ఐసీడీఎస్‌లో బ్లాక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో బ్లాక్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ మాధురి తెలిపారు. అభ్యర్థులు సోషల్ సైన్స్, న్యూట్రిషన్, హోమ్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఐటీలలో పోస్టు గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి సంబంధిత రంగంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలలో రెండు సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. దొర్నాల, గిద్దలూరు ప్రాజెక్టులలో బ్లాక్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఖాళీ ఉన్నట్లు తెలిపారు. దొర్నాలలో బీసీ (ఈ) మహిళ కు, గిద్దలూరులో ఎస్టీ (మహిళ)కు రిజర్వ్ చేసినట్లు చెప్పారు. అర్హత కలిగిన వారు ఈనెల 12 నుండి 20వ తేది వరకు దరఖాస్తులకు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయ్యాలని కోరారు. అర్హులైన వారి ని ఇంటర్వ్యూ పిలుస్తామని వివరించారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలకు సంబంధించి అన్ని రకాల అభివృద్ధి పనులు, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ అభివృద్ధి ప్రణాళికల రూపొందించేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీన మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో ఏర్పాటు చేయడ మైనది. ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక బ్యాచ్, రెండో బ్యాచ్ మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

జాతీయ కరాటే పోటీల్లో పామూరు విద్యార్థులు



విశాలాంధ్ర-పామూరు : జాతీయ కరాటే చాంపియన్ షిప్‌లో పామూరు కరాటే డో స్పోర్ట్స్ అకాడమికి చెందిన విద్యార్థులు సత్తాచాటి పతకాలు సాధించినట్లు మాస్టర్లు షేక్ అబ్దుల్, మహీద్, అర్షద్బాషా తెలిపారు. మంగళగిరిలోని ఆద్గా మజీద్ షాదిఖానాలో ఆదివారం నిర్వహిం చిన జపాన్ షిటోరియో కరాటే దు స్కూల్ షికోకాయ్ ఇజూషి ఇండియా నిర్వహించిన 9వ నేషనల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పా మూరు విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ కేటగిరిల్లో సయ్యద్ . దోహ, కె.యాశ్విని, కె.లాస్య, టి.ప్రదీప్, కె.అభిజ్ఞ, జె.రామ్, ఎన్రోషిత్, ఎ.శ్రీహరి, రిషిక, స్నేహిత, వై.నిహిత, కె.కార్తీక, జి. మనోహర్ పతకాలు సాదించినట్లు కరాటే మాస్టర్లు తెలిపారు.

ఆధునిక విద్యకు ఆధ్యుడు.. 'మౌలానా అబుల్ కలాం ఆజాద్

విశాలాంధ్ర-గిద్దలూరు : స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న గ్రహీత, భారత తొలి విద్యాశాఖ మంత్రి, ఉన్నత విద్యకు ఊపిరి పోసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపారెడ్డి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపారెడ్డి మాట్లాడుతూ ఓనమాలతో మొదలైన అక్షరాలు మనిషి జీవితాన్ని మార్చి వేసే గెలుపు మెట్లు. ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే. మానవుని మనుగడకు అక్షరం ఆయుధమైతే, దేశ మనుగడకు విద్య వజ్రాయుధం లాంటిది. చదువు బతుకు నివ్వాలి. బతకనివ్వాలి అన్నారు. దశాబ్దాలు గడుస్తున్న విద్యార్థుల నమోదు, నాణ్యమైన బోధన, నైపుణ్యాల అభివృద్ధివంటి కీలక అంశాలు చర్చనీయంశాలుగా మిగిలిపోతున్నాయి. ఆ దిశగా చేపడుతున్న చర్యలతో ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నాం. ఉపాధికి భరోసా ఇచ్చే పాఠ్యాంశాల బోధన, పరిశ్రమలతో విద్యాసంస్థలను అనుసంధానించడం అవసరము. కాబట్టి జాతీయ విద్య దినోత్సవ సందర్భంగా నైనా ప్రభుత్వాలు గట్టిగా సంకల్పం తీసుకొని ఆజాద్ ఆశించిన విధంగా విద్యారంగాన్ని వికసింపచేయడానికి చర్యలు అవసరము అన్నారు.

తాగి డ్రైవ్ చేస్తే కేసులు తప్పవు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మద్యం సేవించి ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తే తాట తీస్తానని ఎస్సై కే.మాధవరావు వాహనదారులను హెచ్చరించారు. మండల పరిధిలోని వేములపాడు గ్రామం నందు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయడం వాహనాలను తనిఖీలు చేయడం జరుగుతుందని చెప్పారు. అలానే వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. అలానే హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు.యువత మద్యం మత్తులో ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తే తాట తీస్తానని ఎస్సై కే మాధవరావు హెచ్చరించారు.అలానే చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి బయటకు పంపితే మాత్రం బండి సీజ్ చేయటంతో పాటు బండి యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అలానే రోడ్లపై నడిచేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం

విశాలాంధ్ర-చీమకుర్తి : సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విగ్నేష్ రాజు ఆధ్వర్యంలో చీమకుర్తిలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రంగారెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటుందని ప్రజా సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తుందని పార్టీలో యువకులకు ప్రాధాన్యతనిచ్చి సీనియర్ నాయకులకు సలహాలతో పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఒక నెల వ్యవధిలోనే మండల వారీగా రివ్యూ కమిటీలను నిర్వహించి మండల కమిటీలు నియోజకవర్గ కమిటీను ఏర్పాటు చేస్తామని అన్నారు. నియోజకవర్గ సమస్యల మీద రాష్ట్ర సమస్యల మీద ప్రభుత్వ వైఫల్యాలపై విస్తృత పోరాటం చేసి ప్రజల పక్ష నిలబడతామని అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.

అరచేతిలో వైకుంఠం

విశాలాంధ్ర - ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉందని సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగ, ఉపాధి, విద్య, వైద్య రంగాలకు అరకొరగా నిధులు కేటాయింపు జరిగాయని ప్రతిపక్ష వామపక్ష పార్టీలు విమర్శించారు. అన్ని వర్గాలకు సంక్షేమంతో కూడిన బడ్జెట్ అని టీడీపీ, జనసేన, బీజేపీలు వివరణ ఇచ్చాయి. సోమవారం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2,94,527 కోట్లతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేవలం 16700 కోట్లు మాత్రమే కేటాయించినప్పటికీ ఏ ప్రాజెక్టుకు ఎన్నికోట్లు కేటాయింపులు అనేది స్పష్టత లేదు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని భావించారు. ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు మాసాలు పూర్తవుతున్నా, సూపర్ సిక్స్ పథకాలకు మోక్షం కలగలేదు. ఒక్క ఉచిత సిలిండర్ పథకానికి మాత్రమే ఇటీవల దీపావళి పండుగకు ప్రకటించారు. ప్రస్తుత బడ్జెట్‌ను పరిశీలిస్తే సూపర్ సిక్స్ పథకాల అమలుకు బడ్జెట్ కేటాయింపులకు స్పష్టత ఇవ్వాలని సీపీఐ, సీపీఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఇది మోసపూరిత బడ్జెట్

దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర, ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ప్రకాశం జిల్లాకు వరిగింది ఏమీలేదు. ఈ బడ్జెట్ జిల్లా ప్రజల ఆశలపై నీళ్ళు చల్లింది ఇది కేవలం అంకెల గారడి బడ్జెట్. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత వర ప్రదాయిని అయిన వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించక పోవడం దుర్మార్గం. మార్కాపురం లో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీకి నిధులు ఏవి?. ఎలక్షన్స్‌లో దొనకొండ ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఆ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ రోజు పెట్టిన బడ్జెట్ లో ఏటువంటి నిధులు కేటాయించలేదు అంటే మీరు ఆ ప్రాంత ప్రజలను మోసం చేయడమే అని అర్థం అవుతుంది గుండ్ల కమ్మ ప్రాజెక్ట్ అభివృద్ధి కి నిధులు కేటాయింపులు శూన్యం. అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు 20 వేల రూపాయలు ఇస్తాము అన్నారు ఈరోజు బడ్జెట్‌లో 4500 కోట్లు కేటాయించినట్లు చూపించారు.దీనిలో 1000 కోట్లు స్టేట్ నుండి 3500 కోట్లు పీఎం కిసాన్ నుండి కేటాయించారు 1000 కోట్ల తో అన్నదాత సుఖీభవ ఎలా అమలు చేస్తారో చెప్పాలి?.తల్లికి వందనం క్రింద ప్రతి విద్యార్థికి 15000 ఇస్తామన్నారు ఇప్పుడు బడ్జెట్‌లో మీరు కేటాయించిన 5000 వేల కోట్లు నిధులు చూస్తే ఇంటిలో వున్న ప్రతి విద్యార్థికి 15000 వేలు ఇచ్చే పరిస్థితి లేదు అంటే తల్లికి వందనం ఎగనామం పెట్టినట్లే అని అర్థం చేసుకోవాలా? 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500ల రూపాయలు హామీపై స్పష్టత లేదు.

ఇచ్చిన హామీలకు చోటు దొరకలేదు..

- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌గా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలకు నిర్దిష్టమైన కేటాయింపులు లేవని ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ బడ్జెట్లో మహిళా శక్తి పథకానికి నిర్దిష్టమైన కేటాయింపులు లేవు. 19 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఆనాడు ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చారు. మహిళలకు ఏడాదికి 18,000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని కూడా హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సూపర్ సిక్స్ హామీలు, వీటన్నిటిని అమలు చేయాలని దాని కోసం నిధులుబడ్జెట్‌లో కేటాయించి అమలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేసారు.

అంకెలే ఘనం

- సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. అంకెలు ఘనంగా ఉన్నాయి. రూ. 2.94,427.25కోట్లు .ఇందులో రెవిన్యూ లోటు, ద్రవ్య లోటు,1,02,48000 ఎలా పూడ్చుకుంటారో చూపలేదు. అంతిమంగా ప్రజలపై భారాలు వేసి వసూలు చేయడమే తప్ప ఇంకొక మార్గం లేదు. కాబట్టి ఈ బడ్జెట్ ప్రజలపై భారాలు మోపబోతున్నది. జల వనరులకు 16.705 కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకూ సరిపోదు. వెలుగొండ ప్రాజెక్టుకు నాలుగువేల కోట్లు కావాలి. ఈ సంవత్సరం కనీసం 2000 కోట్లు కేటాయించాలి. మన ప్రకాశం జిల్లాలో పెండింగులో ఉన్న గుండ్లకమ్మ ,రామతీర్థం ,సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి. ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్టు అటక ఎక్కించే విధంగా ఈ బడ్జెట్ ఉన్నది ఎస్సీ, ఎస్టీ , మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు అరకొరగా ఉన్నవి. సూపర్ సిక్స్ కు నిధులు కేటాయింపుల విషయంలో ప్రభుత్వం మాయ చేస్తుంది కాబట్టి ఈ బడ్జెట్ ప్రజలపై వారాలు మోపే బడ్జెట్ గా సిపిఎం భావిస్తుంది. ప్రకాశం జిల్లాకు న్యాయం చేయాలి. వెలుగొండకు నిధులు కేటాయించాలి.

తహసీల్దార్‌గా సంజీవరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు తహసీల్దార్గా కె సంజీవ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్గా పనిచేస్తున్న సంజీవ రావు తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న నాగ లక్ష్మి జిల్లా కలెక్టర్ కార్యాలయం సూపరిండెంట్గా వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంజీవ రావు మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఏదైనా సమస్యలతో వచ్చే ప్రజలు నేరుగా తనను సంప్రదించాలని దళారులను ఆశ్రయించ వద్దని కోరారు.

పంటలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ సబ్ డివిజన్ పరిధిలోని సింగరాయకొండ, జరుగుమల్లి, కొండేపి, పొన్నలూరు మండలాల వ్యవసాయధికారులకు, వ్యవసాయ విస్తరణాధికారులకు, రైతు సేవా కేంద్ర సిబ్బందికి జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్ కె వి వై రాఫార్ పథకము 2024-25 క్రింద కెపాసిటీ ఎన్హాన్స్మెంట్ మరియు రబీ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం సింగరాయకొండ కేంద్ర మండలంలో సోమవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి పి. డి. ఆత్మ యస్. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న అన్ని పథకాలు రైతులకు చేరవేయాలని, ప్రతీ రైతు సేవ కేంద్ర సిబ్బంది వారి గ్రామ పరిధిలో సాగు చేసే అన్ని పంటలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగియుండి రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు, సూచనలు ఇస్తూ రైతు అభ్యున్నతికి తోడ్పడాలన్నారు.

జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్లతోనే యువతకు ఊతం

నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్లో కూడా కులగణన జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నీలం నాగేంద్ర మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ, నవంబర్ 6 నుంచి తెలంగాణలో కుల గణన జరగటం అభినందనీయమన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం అధికారంలో ఉండగా 1931లో కుల గణన చేపట్టారన్నారు. స్వాతంత్రం వచ్చాక ప్రతి పది సంవత్సరాలకు ఒక సారి జనగణన చేస్తూ వచ్చారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు జనగణన కాదని ప్రాతిపదిక కారాదన్నారు. కుల గణన ద్వారానే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా దేశంలో విద్య, సాంకేతిక రంగాలలో విపరీతమైన అభివృద్ధి చోటు చేసుకుంటుందని నాగేంద్ర అభిప్రాయపడ్డారు. కులం లేని పాశ్చాత్య దేశాల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించడం ద్వారా, దేశాభివృద్ధిలో ప్రజల్ని భాగస్తుల్ని చేస్తున్నారన్నారు. భారతదేశంలో కులం కారణంగా వందల ఏళ్లుగా కొనసాగుతున్న అసమానతలను రూపుమాపడానికి ఇప్పుడున్న రిజర్వేషన్ వ్యవస్థ సరైన పరిష్కారం కాదన్నారు.

ఆజాద్ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా

విశాలాంధ్ర-ఒంగోలు : భారతరత్న, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మాత్యులు, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం మని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపిన గొప్ప దేశ భక్తుడని, మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చిన మహా మేధావి, జర్నలిస్టుగా, సాహితీవేత్తగా, మానవత్వం మూర్తిభవించిన మహనీయునిగా చరిత్ర కు ఎక్కారని సైదా కొనియాడారు. ప్రకాశం జిల్లాలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరుతో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని తద్వారా మైనార్టీ విద్యార్థులు యువకులు, నిరుద్యోగులు గ్రూప్స్ మరియు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఈ విషయమై స్పందించాలని సైదా కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదంది మల్లికార్జున రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త దేవరపల్లి సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొద్దు సతీష్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పైనం మధు, మైనార్టీ నాయకులు షేక్ గౌస్ మొహిద్దీన్, షేక్ వలి, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు):- (1. ఎం/ఎస్. ఎడ్‌హెసివ్ ప్యాకింగ్ సొల్యూషన్స్ (రుణగ్రహీత)** దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న జి.నాగేంద్రబాబు **(రుణగ్రహీత), (2) శ్రీ గంగిశెట్టి నాగేంద్రబాబు తండ్రి అజయ్‌బాబు గంగిశెట్టి (సహ-రుణగ్రహీత) (3) శ్రీమతి తాడి కిరణ్మయి తండ్రి శ్రీరామమూర్తి (సహ-రుణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: 03.07.2024 నాటికి రూ.21,51,296/- (ఇరవై ఒక్క లక్షల యాభై ఒక్కవేల రెండు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : 03 జులై, 2024 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేదీ: 05 జులై, 2024**న వార్తాపత్రికలో ప్రచురించడమైనది. రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **తేదీ: 08 నవంబరు, 2024** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **తేదీ: 03.07.2024** నాటికి **రూ.21,51,296/- (ఇరవై ఒక్క లక్షల యాభై ఒక్కవేల రెండు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)** ల కొరకు ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-ఎ-ఆస్తి వివరాలు(ఎఫ్‌ఎఫ్‌ఎస్‌ఎల్‌కు తనఖా పెట్టిన స్థిరఆస్తి యొక్క వివరాలు): ఆంధ్రప్రదేశ్-523 166, పాత ప్రకాశం జిల్లా, కొత్త బాపట్ల జిల్లా చీరాల మండలం, ఈపూరుపాలెం శివారు & గ్రామం, తోటవారిపాలెం యొక్క అసెస్‌మెంట్ నం.196, ఈపూరుపాలెం గ్రామ సర్వే నం. 497/1 (డి.నం.3-99/ఎ)లో 221.9 చదరపు గజాలు లేదా 185.5 చదరపు మీటర్ల విస్తీర్ణపు కొలత భూమి మరియు 700 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం యొక్క ఆస్తి మొత్తంగా. **హద్దులు:** తూర్పు: గోల్కారం వున్నయ్య స్థలం, దక్షిణం: పాపనసాయి రాకేష్ స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గంగిశెట్టి సత్యనారాయణ స్థలం.

శ్రీ గంగిశెట్టి నాగేంద్రబాబు సొంత ఆస్తి

సం/-
అధీకృత అధికారి
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ప్రదేశము : ప్రకాశం జిల్లా
తేదీ : **08/11/ 2024**

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రకాశం జిల్లా మహాసభలు ఈనెల 19వ తేదీ పొదిలి పట్టణంలో జరుగుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మహాసభల కరపత్రాన్ని విడుదల చేయడం జరిగినది. పవన్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెస్చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని వసత గృహాలలో మంచినీటి సౌకర్యం బాత్రూంలో కల్పించాలని కోరారు అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అన్నారు. 117 జీవో నెంబర్ను రద్దుచేసి మూతబడిన పాఠశాలలను ప్రారంభించాలని ఉపాధ్యాయ పోస్టులను పెంచాలని అన్నారు. గూడూరు సురేష్ మాట్లాడుతూ మహాసభలకు కనిగిరి పట్టణము నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సయ్యద్ ఇఫ్రాజ్ షేక్ తాహిద్ పట్టణ సమితి నాయకులు పాల్గొన్నారు.

'పేస్'లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో లీగల్ రైట్స్ ఫర్ ఎవరీ గర్ల్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్వకేట్ ఇన్ ఏపీ హైకోర్టు అండ్ సుప్రీంకోర్టు ఎంహెచ్ దీప లత, అడ్వకేట్ ఇన్ ఏపీ హైకోర్టు సిహెచ్ సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపలత మాట్లాడుతూ మహిళలు తమ జీవితంలో మెరుగైన స్థాయిని చేరుకోవడానికి సమాజంలో అనేక ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి మరియు ధైర్యంగా అనేక అంశాలను అధిగమించడానికి మన రాజ్యాంగంలో ఉన్న మహిళా హక్కులను తెలుసుకోవాలని. అదే విధంగా మహిళా హక్కులు తెలుసు కోవడమే కాక వాటిని వినియోగించుకోమని తెలియజేశారు. అదేవిధంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఎక్కడైనా ఎప్పుడైనా పరిస్థితుల్ని ధైర్యంగా ఎదుర్కోవాలని తెలియజేశారు కొంతమంది విద్యార్థులు తమ జీవితంలో జరిగిన అనుభవాలను వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి,అకాడమిక్ డీన్ డాక్టర్ సి వి సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్కేష్, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, ఏవో ఎం రమణ బాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ వైష్ణవి, కళాశాల మహిళా సిబ్బంది విద్యార్థినిలు పాలిటెక్నిక్ కళాశాల మహిళా సిబ్బంది విద్యార్థినీలు ఎంబీఏ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

కారుమంచి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

విశాలాంధ్ర-ఒంగోలు :

టంగుటూరు మండలం కారుమంచి హైస్కూల్లో 4వ తరగతి చదువుతున్న చిన్నారి అత్యాచార ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరపకుండా, సంఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ నిందితులను అరెస్టు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈసందర్భంగా పద్మ మాట్లాడుతూ బాలిక మీద అత్యాచారం జరిగినట్లుగా మా పరిశీలనలో తేలిందని, దీనిని ధ్రువీకరించాల్సిన పోలీసులు, గవర్నమెంట్ హాస్పటల్ వైద్యులు వారి పరిశీలనలో తేల్చిన అంశాలను బయట పెట్టడం లేదన్నారు. సంఘటన జరిగే ఐదు రోజులు అయినప్పటికీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆ గ్రామ హైస్కూల్ కు పోయి విచారణ చేపట్టింది లేదన్నారు.కనుక ఈ కేసులో డీఈవో అని కూడా ముద్దాయిగా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా స్థానిక రాజకీయ నాయకులు దీని రాజకీయంగా వాడుకుంటున్నారన్నారు.

నమ్మకం కలిగించేలా రాష్ట్ర బడ్జెట్

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అంచనాల మధ్య వచ్చిన కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ ఆర్థిక కష్టాల్లోనూ రాష్ట్రం, ప్రజలకు సానుకూల నమ్మకం కలిగించేలా ఉందన్నారు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సంక్షోభంలో అవకాశాలు వెదకడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొత్తేమీ కాదన్న ఆయన ప్రస్తుత బడ్జెట్ ద్వారా కూడా అదే మరోసారి చాటి చెప్పారని అన్నారు. సోమవారం కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిన బడ్జెట్పై ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగానే అయిదేళ్లుగా జగన్ ధ్వంసం చేసిన రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాదులు వేసేలా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయు డు ప్రవేశ పెట్టిన బడ్జెట్లు ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబు తలపెట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ సంకల్పానికి కూడా ఈ బడ్జెట్ నాందిగా చరిత్రలో నిలిచిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు అన్ని రంగాలకు ప్రాధాన్యతా క్రమంలో భారీగా నిధులు ఇచ్చారని, మరీ ముఖ్యంగా సాగు నీరు, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు, నిధులు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. చంద్రబాబు తలపెట్టిన నదుల అనుసంధానం పూర్తయితే కరవు విముక్త ఆంధ్రప్రదేశ్ సాకారం అవుతుందన్నారు. మొత్తంగా చూస్తే మాత్రం కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి ప్రతిరూపంగా రాష్ట్ర బడ్జెట్ను తీర్చిదిద్దిన ట్లు కనిపించిందన్నారు. 1995 సీఎంను చూస్తారన్న చంద్రబాబు మాటలు బడ్జెట్ రూపంలో స్పష్టంగా అర్థం అవుతోందని, రానున్న రోజులంతా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉండనుందని నమ్మకం కలిగించే ప్రయత్నం చేశారన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన ఆర్థికవిధ్వంసం పై 7 శ్వేతపత్రాల్లో సవివరంగా చెప్పామన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. చేసిన ఆ పాపాలపై సమాధానం చెప్పాల్సి వస్తుందనే జగన్ అసెంబ్లీకి ఎగ్గొట్టి దాక్కున్నారని ఎద్దే వా చేశారు. గడిచిన అయిదేళ్లు లెక్కపత్రం లేకుండా ఖర్చులు, నిధులు మళ్లింపులు చేశారని ఎప్పటికైనా జగన్ వాటికి సమాధానాలు చెప్పి తీరాల్సి ఉంటుందని గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు.

14న పంచాయతీల అభివృద్ధిపై సర్పంచులకు, కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ండల కేంద్రమైన కొనకనమిట్లలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం ఈనెల 14వ తేదీ బుధవారం ఉదయం10 గంటల నుంచిన మండలంలోని 26 గ్రామ పంచాయతీల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం బచ్చల కురపాడు ,చిన్నమనగుండం, చిన్నారి కట్ల చింతకుంట్ల గనివానిపాడు గరిమెనిపెంట గార్లదిన్నె గొట్లగట్టు అని ఇరుసలగుండం, కాట్రగుంట కొనకనమిట్ల, మునగపాడు మంగాపురం గ్రామపంచాయతీల కు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాగంపల్లి, నాగరాజు కుంట, నాగిరెడ్డిపల్లి ,పెదారికట్ల రేగుమానుపల్లి, సలనూతల, సిద్ధవరం, తువ్వపాడు ,వద్దిమడుగు వాగుమడుగు, ఎదురు రాళ్లపాడు గ్రామపంచాయతీల సర్పంచులు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు సకాలంలో శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

బ్యాటరీ వాహనాల మరమ్మతులకు ఎంపీ మాగుంట హామీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిజి హెచ్లో బ్యాటరీ వాహనాలు పనిచేసేలా తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి జిజి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ టి జమున కు హామీ ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జమున ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బ్యాటరీ వెహికల్స్ విషయం ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా వాటిని మరమ్మత్తులు చేయిస్తామని లేకుండా నూతన వాహనాలకు సమకూర్చుతామని హామీ ఇచ్చారు. తగిన చర్యలు తీసుకుకోవాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. మెరుగైన వైద్య సేవలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత భోజనం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం శిద్ధా వెంకట సుబ్బమ్మ అండ్ వెంకటేశ్వర్లు సోమవారం మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభకులు శిద్ధా జయలక్ష్మి, శిద్ధాభారతి సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్ అలాగే నగర ప్రముఖులు శ్రీనివాస్ మూర్తి,ఆలపాటి శ్రీనివాసరావు, చలవాది వెంకట ప్రసాద్, నూకల సుబ్రమణ్యం,మద్ది వెంకటరావు మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కూటా గుండ్ల గ్రామంలోని మాలపల్లెలో సోమవారం మాలల చైతన్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య పాల్గొని మాట్లాడుతూ 2000 సంవత్సరంలో తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని 2005వ సంవత్సరంలో భారత సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. అలానే ఎవరైనా దళితులు అభివృద్ధి చెందలేదని భావిస్తే వారి సమగ్ర అభివృద్ధికి పథకాలు ఉపయోగపడవు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ మాలల ఐక్యవేదిక అధ్యక్షులు స్వర్ణ యానాది, కార్యదర్శి కలవకూరి శాంతరాజు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల, కార్యదర్శి కోటపాటి రమణ,దమ్ము శ్రీనివాసులు, వేము వెంకయ్య, నాగేంద్ర, గొటెముకుల రాజు, కనపర్తి నాగరాజు, కొటికల చెన్న కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

18న వ్యక్తిగత అర్జీల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు డిమాండ్

విశాలాంధ్ర-కనిగిరి :

గ్రామ సచివాలయాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18న వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జిపిరామారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా 18న నిర్వహించే అర్జీల కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం రామారావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు గత ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందని తెలిపారు కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ 1,80,000/-లు మాత్రమే ప్రకటించడం జరిగింది అన్నారు ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలాన్నారు. అదే విధంగా టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో పేదలపై కరెంట్ చార్జీల భారం తగ్గించాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి ఏఐటీయూసీ నాయకులుషేక్ కాశింవలి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి.రమణయ్య ఆర్.రామయ్య జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో దేశాభివృద్ధి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : మహనీయుల స్ఫూర్తి, సోదర భావంతో దేశాభివృద్ధికి మన వంతు ఐక్యంగా తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137 వ జయంతి వేడుకలు మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగాయి. ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ , జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతంత్ర సమరయోధులు, దేశానికి తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలామ్ ఆజాద్ వంటి మహనీయుల త్యాగాలను నేటి యువతరానికి తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. చరిత్రను తెలుసుకొని భవిష్యత్తు నిర్మాణం కొరకు యువత చక్కని ప్రణాళిక రచించుకునేలా మహనీయుల జీవితాలను తెలియపరచాలన్నారు. ఉర్దూ, పర్షియన్ వంటి తదితర దేశ భాషలను అవపాసం పట్టిన ఆజాద్ మేధావిగా ప్రాచుర్యం పొందాన్నారు. మక్కాలో జన్మించినప్పటికీ భారత దేశాన్ని మాతృభూమిగా భావించారన్నారు. స్వాతంత్రం కొరకు అనేక కావ్యాల రచనాతో ప్రజలను చైతన్య పరిచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఇతర దేశాల రాజులు భారత్ ని పరిపాలించడంతో విభిన్న సంస్కృతులు మిళితమైన దేశంగా ఆయన అభివర్ణించారు. ఎలాంటి విభేదాలకు తావు లేకుండా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అన్న దమ్ముల మాదిరిగా ఐక్యంగా ఉండాలని సూచించారు. ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం నిలిచిందని మూడో స్థానానికి వెళ్లడానికి కేంద్ర పాలకులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది, ముస్లిం పెద్దలు అలీఫుల్లా ఖాన్, అబ్దుల్ రషీద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కారంచేడులో డెంగ్యూ కేసు నమోదు

విశాలాంధ్ర -కారంచేడు : మండల కేంద్రమైన కారంచేడులోని సచివాలయం-2 పరిధిలో డెంగ్యూ కేసు సోమవారం నమోదైంది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అప్రమత్తమై వెంటనే పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికుల చేత శానిటైజేషన్ పనులు నిర్వహించడం జరిగింది. తదుపరి స్థానిక కామ్యూనిటీ హెల్త్ ఆఫీసిర్ శాంతి ప్రియ ఆశ కార్యకర్తలతో కలసి గ్రామ ప్రజలకు తీసుకోవలసినజాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

అమర్‌నేని మృతదేహానికి కరణం బలరాం నివాళులు

విశాలాంధ్ర - మార్టూరు : అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మార్టూరులో మృతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమరనేని (గాయత్రి) హనుమంతరావు మృతదేహానికి చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి సోమవారం పార్ధివా దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమంతరావుతో గత మూడు దశాబ్దాలుగా తనకు గల సాన్నిహిత్యాన్ని కుటుంబ సభ్యులు స్థానికులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తొండెపు ఆదినారాయణ, శాఖమూరి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర - మార్టూరు : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి మార్టూరులో జరిగింది. ఏఎస్ఐ షేక్ సైదా వివరాల మేరకు మండలంలోని రాజుపాలెం తూర్పు ఎస్సీ కాలనీకి చెందిన తుమ్మలూరి నాగేశ్వరరావు (47) ఆదివారం రాత్రి స్థానిక స్టేట్ బ్యాంక్ సెంటర్ నుండి గన్నవరం సెంటర్ వైపు తన టీవీఎస్ మోపెడ్ వాహనంపై వెళుతున్నాడు. ఈ క్రమంలో అదే మార్గంలో ఎదురుగా అతివేగంగా దూసుకొస్తున్న ఓ కియా కారు నాగేశ్వరరావును ఢీకొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది. రోడ్డు పక్కన పడిపోయిన నాగేశ్వరరావును స్థానికులు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు నాగేశ్వరరావు కుమారుడు తమ్మలూరి పెద్దబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నాగేశ్వరరావు మృతదేహానికి సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం బంధువులకు అప్పగించారు. ఇదిలా ఉండగా ప్రమాదానికి కారణమైన కియా కారు మార్టూరుకు చెందిన ఓ వ్యక్తిగా పోలీసులు గుర్తించి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

16న ఎమ్మార్పీఎస్ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రేపల్లె : ఈ నెల 16వ తేదీ విజయవాడలో జరిగే ఎమ్మార్పీఎస్ సభను జయప్రదం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దున్న రాబర్ట్ మాదిగ మాదిగలకు పిలుపునిచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్లు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 16వ తేదీ విజయవాడ గాంధీనగర్ ఫిల్మ్ ఛాంబర్ నందు ఉదయం 11గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. బాపట్ల, గుంటూరు, జిల్లాలోని ముఖ్య నాయకులు,కార్యకర్తలు, సానుభూతి పరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశంను జయప్రదం చేయవలసినదిగా పిలుపునిచ్చారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్లోని మాజీ ఉప ప్రధాని బాబుజాగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దున్నా రాబర్ట్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏటుకూరు విజయ్ కుమార్ మాదిగ, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ, గుంటూరు జిల్లా ఇన్చార్జి కొమరాల శ్రీనివాస్ మాదిగ, గుంటూరు జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి వలెటీ భూషణం మాదిగ, నియోజక వర్గ అధ్యక్షులు జూలకంటి బుజ్జిబాబుమాదిగ, నగర అధ్యక్షులు ఆలూరి బాపూజీ మాదిగ,కారుమూరు ఏసురత్నం మాదిగ, నందేటి నరేష్ మాదిగ, అరుంబాక రవిబాబు మాదిగ, చింతగుంట్ల రాజా రత్నం మాదిగలు పాల్గొన్నారు.

రోటరీ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ సేవలు అభినందనీయమని తహశీల్దార్ పి.బ్రహ్మయ్య తెలిపారు. రోటరీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు స్థానిక రోటరీ భవన్‌లో సోమవారం గొడుగులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో రోటరీ ముందంజంలో ఉంటుందని, వారి సేవలు ప్రసంశనీయమని తెలిపారు. రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల ఎండకు, వర్షానికి ఇబ్బందిపడుతున్న వ్యాపారం కొనసాగిస్తున్న వారికి చేయూతగా రూ.25 వేల విలువగల స్టాండ్ గొడుగులను అందించామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి సదానందరెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ రాజగోపాలరెడ్డి, సభ్యులు కోటా శ్రీనివాసరావు, ఏవీ కృష్ణ, పాబోలు ఉదయభాస్కర్, గడ్డిపాటి శ్రీనివాసరావు, చంద్రం, వెంకటసుబ్బయ్య, నాగభైరు శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, కొల్లా సుబ్బారావులు ఉన్నారు.

విద్యతోనే ఉన్నత స్థాయి

విశాలాంధ్ర - చీరాల : ఉన్నత స్థాయికి చేరాలంటే విద్య ద్వారానే సాధ్యమని విద్యార్థులు తనకు నచ్చిన సబ్జెక్ట్‌ల్లో ఉన్నత స్థాయి చదువులు చదవాలని చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు.సోమవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకుని శ్రీ వల్లభాపురపు పిచ్చయ్య ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు దేవకి సుబ్బారావు, కొంత మంది వాకింగ్ మిత్రుల సహకారంతో తొమ్మిది వేలు విలువగల లాంగ్ సైజ్, కాపీ రైటింగ్ బుక్స్, పలకలు, బలపాలు,పెన్సిళ్ళు,పెన్నులు,రబ్బర్లు, బిస్కట్ ప్యాకెట్లు,స్వీట్స్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ఉన్నత స్థాయి విద్యతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురుప్రసాద్,దేవకి సుబ్బారావు,చెక్క చెన్న నారాయణ,దోగుపర్తి వెంకట సురేష్,వంగరపూర్ణచంద్రరావు,లాల్,సుబ్బారావు,శ్రీనివాసరావు,రామారావు, ఉపాధ్యాయులు,ప్రభాకరరావు,లక్ష్మీప్రతాప్,బాలకృష్ణ,శ్రీనివాసరావు,ప్రమీల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారి అకస్మిక మృతి

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి మండల వైద్యాధికారిగా పనిచేసిన బి సురేష్ బాబు (43) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం ప్రస్తుతం యద్దనపూడి పశువైద్యశాలలో పని చేస్తున్నారు. ఆదివారం చాతి నొప్పి రావటంతో కుటుంబ సభ్యులు చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి మండలంలో యద్దనపూడి ,పూనూరు గ్రామాల వైద్యశాలలో వైద్యాధికారిగా పనిచేశారు . పశుపోషకులు వద్ద మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన భార్య పూనూరు పశు వైద్యాధికారిణిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహాన్ని చీరాల జాండ్రపేటలో స్వగ్రాహానికి తరలించారు. మరణ వార్త తెలుసుకున్న పశుపోషకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

విశాలాంధ్ర – బాపట్ల : ఏపీ విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా గ్రాడ్యుయేషన్ దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లను జిల్లా కలెక్టర్ ఉచితంగా అందజేశారు. ఏపీ డిఎఎస్‌సి ఏపి.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకున్న ఐటిఐ, పాలిటెక్నిక్, గ్రాడ్యుయేషన్ విద్యనభ్యసిస్తున్న దివ్యాంగులందరికీ ప్రభుత్వం ఉచితంగా ల్యాప్ టాప్‌లు అందజేస్తుందన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఆరుగురు దివ్యాంగులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా రూ. 35 వేలు విలువచేసే ల్యాప్ టాప్‌లు మంజూరు చేశామన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేటపాలెం మండలంలోని పందిళ్ళపల్లి బీసీ సంక్షేమ శాఖ వసతి గృహానికి ఆరు ఫ్యాన్లను దాతలు విరాళంగా ఇవ్వగా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేష్ దాసు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, అధికారులు పాల్గొన్నారు.

హైవే మధ్యలో విగ్రహాలు ఏర్పాటు చేయకూడదు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘం పరిధిలో నేషనల్ హైవే చట్టం ప్రకారం హైవే మధ్యలో విగ్రహాలు ఏర్పాటు చేయకూడదని సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ రఘునాధరెడ్డికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు తెలిపారు. బాపట్ల నియోజవర్గ ఇన్‌ఛార్జి డా గుదే రాజారావు,ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏపీ ఉపాధ్యక్షులు అమ్మేశ్వరరావు,కొండేటి వేణులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : భారతరత్న భారత ప్రభుత్వ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా సోమవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి. బాబురావు ఆజాద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి కె. లావణ్య, ఎపిఓ లక్ష్మి నారాయణ, ఎంఆర్ సి శశి కిరణ్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్ నాయక్,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంగీత మొబైల్స్ మేనేజర్‌పై క్రిమినల్ కేసు

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె పట్టణంలోని సంగీత మొబైల్స్ మేనేజర్ వరగంచి కమలాకర్ సంగీత మొబైల్స్ షాప్‌లోని మొబైల్స్ విక్రయించి వచ్చిన సొమ్మును కంపెనీకి జమ చేయకుండా తన జల్సాలకు సొంతానికి వాడుకోవటంతో కంపెనీ యాజమాన్యం ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ మల్లికార్జునరావు తెలిపారు. గత కొంతకాలంగా కంపెనీ మేనేజర్ అక్రమాలకు పాల్పడ్డారని కాజేసిన సొమ్ము మొత్తం విలువ రూ. 13,42,671 లక్షలు సొమ్మును దుర్వినియోగము చేసినట్లుగా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లా ల సంగీత మొబైల్స్ మేనేజర్ పులి నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మినుము,మొక్కజొన్న సాగు చేయండి

విశాలాంధ్ర – మార్టూరు : పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా రైతులు సెనగ మొక్కజొన్న మినుము పంటలు సాగు చేసుకోవాలని బాపట్ల జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మండలంలోని రైతులందరికీ రబీ సీజన్లో సాగు చేయుచున్న సెనగ మొక్కజొన్న పైర్లలో ఎరువులు , పురుగుల మందులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . డాక్టర్ కామాక్షి మాట్లాడుతూ కొత్తగా వచ్చినశనగ విత్తనాలు ఎన్ వి ఈజి 776 రకం మెషిన్ కోతకు అనువైన రకం అని తెలిపేరు వాటి గురించి వివరించారు. వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ , రైతులు రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలి

ఎస్పీ తుషార్‌డూడీ

విశాలాంధ్ర – బాపట్ల : అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువు లోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. పలు సమస్యలతో మొత్తం 37 మంది అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ పార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్,టీడీపీ నాయకులు పఠాన్ రాజేష్,కూటమి పార్టీల నాయకులు భారత దేశ తొలి విద్య శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలు అర్పించారు.జాతీయ విద్యా దినోత్సవం గా మైనారిటీల దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని పఠాన్ రాజేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమా లీలా కృష్ణ, చింత కిషోర్, టి నాగేశ్వరరావు,జి దుర్గ ప్రసాద్, బి రామారావు,జనసేన నాయకులు కె. అంజనేష్, మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, గొట్టిపాటి శ్రీ కృష్ణ, చిలకల సురేంద్ర, సాయి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర – అద్దంకి : జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక రోటరీ కార్యాలయం నందు భారతదేశ ప్రథమ కేంద్ర విద్యా శాఖ మంత్రి పండిట్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరు మురళి సుధాకర్ రావు, మల్లాది శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, బాచిన పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర – బాపట్ల : బాపట్ల క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లా పోలీస్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో బాపట్ల స్ట్రైకర్స్ జట్టుపై బాపట్ల పోలీస్ జట్టు విజయం సాధించింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన పోలీస్ జట్టుకు కప్పుతో పాటు రూ. 20 వేల నగదు బహుమతిని, క్రీడాకారులకు మెడల్స్‌ను నిర్వాహకులు అందించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లాలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఒక జట్టుగా ఏర్పడి పాల్గొని విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, సీసీ హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమంగా మట్టి తవ్వకం

విశాలాంధ్ర – రేపల్లె : అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా కొంతమంది వ్యాపారస్తులు బంగారు పంటలు పండే భూములను రొయ్యల చెరువులుగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులు ఆర్డీవో కార్యాలయానికి వచ్చి వినతి పత్రాలు అందజేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి అధ్యక్షతన రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొత్తం 5 అర్జీలు వచ్చాయని ఆర్డీవో తెలిపారు. అనుమతి లేకుండా 20 ఎకరాల భూమిలో సుమారు 3000 ట్రాక్టర్ల మట్టిని త్రవ్వి అక్రమంగా అమ్ముకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ అధికారుల తీరు ఆందోళనకరం

రేపల్లె జనసేన అధ్యక్షుడు మహేష్

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ కంకణం కట్టుకుంటే ప్రభుత్వ అధికారుల పనితీరు మాత్రం ఆందోళనకరంగా ఉందని రేపల్లె పట్టణ జనసేన అధ్యక్షుడు మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో ఉండే మహిళా కానిస్టేబుళ్లకి బాధ్యత అప్పజెప్పి సారా తయారీ ప్రదేశాలను, బెల్టు షాపుల వివరాలను సేకరించి కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు. నియోజకవర్గంలో నాటుసారా తయారీ బట్టీలను ధ్వంసం చేశామని ఎక్సైజ్ శాఖ పదేపదే వార్తల కెక్కడం బాధాకరమని అధికారుల పనితీరును విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం వలన రేపల్లె, లంక గ్రామాల్లో, నిజాంపట్నం మండలంలోని మారుమూల గ్రామాల్లో, నగరం సర్కిల్ లోని చినమట్లపూడి, నాగళ్ళవారిపాలెం తదితర ప్రాంతాల్లో నాటుసారా తయారీ విచ్చలవిడిగా జరిగేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నాణ్యమైన మద్యం, వైన్ షాపుల ద్వారా అందిస్తున్నా సరే నాటుసారా తయారీ జరుగుతుందంటే అది కేవలం ఎక్సైజ్ శాఖ అధికారుల వైఫల్యమేనని ఆందోళన వ్యక్తం చేశారు.నాటుసారా తయారీ సంఘటనలపై, బెల్టుషాపుల వ్యవహారంపై స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు జనసేన మహేష్ స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో జనసేనపార్టీ నాయకులు ఈపూరి సురేష్, మలిశెట్టి సాయి,పేరంశెట్టి వాసు, అల్లంశెట్టి గోవర్ధన్, పరిశా పవన్ కళ్యాణ్, భూపతి కోటి తదితరులు పాల్గొన్నారు.

31లోపు పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె పట్టణ ప్రజలు ఇంటి పన్ను, మంచినీటి కుళాయిల పన్ను, ఖాళీ స్థలాల పన్నులు, ఇతర షాపుల అద్దెలు, డిసెంబర్ 31వ తేదీలోపుగా చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు కోరారు. సోమవారం తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పట్నంలో ప్రజలు ఇంటి పన్నుల కన్న ఎక్కువగా నీటి పన్ను అధికంగా చెల్లించవలసి ఉన్నదని సకాలంలో టాక్సీలు అన్ని చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం అమలు పరచాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం రైతు సంఘం నియోజక వర్గ నాయకులు బాణాల రామయ్య ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాగ్దానం మేరకు తక్షణమే పెట్టుబడి సాయం అందించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వెంటనే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్షపాతం తక్కువగా ఉండి,పంటలు దెబ్బతిన్న అన్ని జిల్లాల్లో మండలాలను గుర్తించి వాటిని కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. రబీలో వేసిన పంటల కూడా బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వంమే చెల్లించాలని అన్నారు, విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తీసుకురావాలని తదితర డిమాండ్ల సాధన కోసం వివిధ దశల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అక్టోబర్ 28 న జరిగిన ఆన్లైన్ సమావేశంలో నిర్ణయం చేశాము. ఆ నిర్ణయం మేరకు మొదటి దశలో నవంబర్ 4వ తేదీన గ్రామ సచివాలయాల వద్ద నిర్వహించిన కార్యక్రమం జయప్రదంగా జరిగింది. మీకు అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.రెండో దశలో నవంబర్ 11వ తేదీన అన్ని మండల కేంద్రాలలో ఆందోళన నిర్వహించి వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ ఖాసీం,మహిళా నాయకురాలు నూర్జహాన్,మరికొందరు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఆత్మహత్య

విశాలాంధ్ర-మార్కాపురం: కుటుంబ కలహాల నేపథ్యంలో కానిస్టేబుల్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం ఉదయం జరిగింది. వివరాల ప్రకారం కొట్టాలపల్లి గ్రామంలో నివాసముంటూ మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వేముల మస్తాన్ (32) ఉరివేసుకొని మృతి చెందాడు. మస్తాన్ ఆదివారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వచ్చి భోజనం చేసిన తర్వాత భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. దీనితో భార్య, పిల్లలు అదే గ్రామంలో ఉంటున్న వారి బంధువుల ఇంటికి వెళ్లారు. మస్తాన్ తన గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయి ఉండడాన్ని గుర్తించారు. దీనితో పోలీసులకు కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. క్షణికావేశానికి లోనైన మస్తాన్ ఆత్మహత్యకు పాల్పడం బంధుమిత్రులను, గ్రామస్తులు తీవ్రంగా కలసివేసింది. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు,కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలానికి మార్కాపురం సిఐ పి. సుబ్బారావు, రూరల్ ఇన్చార్జి ఎస్సై సైదుబాబు సిబ్బంది వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ దామోదర్ లక్ష రూపాయలు చెక్కుతో పాటు 15,000 నగదును కుటుంబ సభ్యులకు అందించారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వైద్య సేవలు

విశాలాంధ్ర - యద్దనపూడి : పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నారని, ఆరోగ్యవంతమైన సమాజమే కోసం పాటుపడుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న 40 మందికి రూ.35,41,260 లక్షలను వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు నాయకులు చెక్కులు అందజేశారు. మార్టూరు మండల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరావు, యద్దనపూడి మండల పార్టీ అధ్యక్షుడు రంగయ్య చౌదరి, నాయకులు కామేపల్లి హరిబాబు ,తాటి నాగార్జున, సర్పంచ్ పోతిన శ్రీనివాసరావు, ప్రహ్లాద్ అందజేశారు. నియోజకవర్గంలో 40 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం తురిమెళ్ళ గ్రామంలో సోమవారం పోలీసులు బెల్ట్ షాపులపై దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తి వద్ద సుమారు15 క్వాటర్ల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు కంభం ఎస్సై నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహించిన అక్రమ మద్యం నిల్వ ఉంచిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-కంభం : కంభం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, అనుమానాస్పద వ్యక్తులకు ఎస్సై నరసింహారావు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనునిత్యం కంభం మండలం పోలీసు నిఘాలోనే ఉంటుందని అన్నారు.

చట్టాలకు లోబడి ఎరువులు విక్రయించాలి

విశాలాంధ్ర-దొనకొండ: ఎరువుల చట్టాలకు లోబడి విక్రయాలు చేయాలంటూ మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక జనతా రైతు బజార్ మరియు జువారీ ఎరువుల దుకాణాలను ఏఓ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల చట్టాలను అతిక్రమిస్తే సంబంధిత లైసెన్సులు రద్దు చేసేందుకు సిఫార్స్ చేస్తామంటూ హెచ్చరించారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక ధరలకు అమ్మరాదని, వారు అడగక పోయినా రశీదులు తప్పని సరిగా ఇవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట విస్తరణాధికారి జి.యోగేశ్వరరావు, సహాయకులు విన్నీబాబు ఉన్నారు.

మాదిగ సమ్మేళానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : హలో మాదిగ చలో ఒంగోలు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం నుండి సోమవారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ కన్వీనర్స్ ఎం ప్రేమ్ కుమార్, ఆర్ కోటయ్య, పామూరు మండల ఎంఈఎఫ్ అధ్యక్షులు రాచూరి ఏలియా, వెలిగండ్ల ఎంఈఎఫ్ నాయకులు తగరం ఇమ్మానియేలు ఆధ్వర్యంలో భారీగా తరలిన వెళ్లారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో కన్వీనర్ జేపీ రాజు, మాసిపోగు బాబు, టీచర్ లక్కిపోగు ఆంటోనీ, నియోజకవర్గం టీచర్స్, వార్డెన్స్, ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం 2024-25 ముగింపు కార్యక్రమం శిలంవారిపల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి రఘుపతి మాట్లాడుతూ వారం రోజులపాటు విద్యార్థులు పలు సేవా కార్యక్రమంలో నిర్వహించి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, ఎన్ ఎస్ ఎస్ ఇన్‌ఛార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ పి శ్రీవిద్య, అధ్యాపకులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

రెండు అర్జీలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినానికి రెండు అర్జీలు వచ్చాయని ఇన్‌ఛార్జి తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం సందర్భంగా మండలంలోని పోలవరం గ్రామం నుండి భూమి ఆన్లైన్ చేయాలని రెండు అర్జీలు అందాయని ఆయన తెలిపారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పంపించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, ఎలక్షన్ ఆపరేటర్ జి దేవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాసు ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలను విద్యార్థులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబాన్ని ఆదుకున్న 'గొట్టిపాటి'

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని తూర్పు కంభంపాడు పంచాయతీ పరిధిలోని బట్టపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ తేలుకుట్ల వెంకటనారాయణ గుండ్లకమ్మ నదిలో గల్లంతయి మృతి చెందాడు. వారి కుటుంబాన్ని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఫోటోగ్రాఫర్ భార్య నిండు గర్భవతి కావడంతో ఒంగోలు హాస్పిటల్ తరలించారు. విషయం తెలుసుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వైద్యశాలకు వెళ్లి ఆమెకు ఆపరేషన్ చేసి తల్లి బిడ్డలను కాపాడారు. ఆపరేషన్ కి అయ్యే ఖర్చు దాదాపు లక్ష రూపాయలు కావడంతో ఇచ్చే స్తోమత లేదని గొట్టిపాటి లక్ష్మీకి తెలపడంతో నేనే అందిస్తానని గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం

సోమవారం నరసరావుపేట లోని తన సొంత వైద్యశాల కడియాల హాస్పిటల్ ఉచితంగా ఆపరేషన్ చేసి తల్లి బిడ్డలను కాపాడారు. వీరికి వైద్య సహాయం నిమిత్తం లక్ష రూపాయలు ఇస్తానని చెప్పిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఫోటోగ్రాఫర్ కు ఆడబిడ్డ జన్మించడంతో ఆ పాప పేరుపై లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తామని తెలిపారు. దీంతో ఫోటోగ్రాఫర్ కుటుంబ సభ్యులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని బాబు జగ్జీవన్, అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను బాధ్యతగా 30 రోజులలో సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి అర్జీని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ నిరంతర ప్రక్రియ అని ఈ ఒక్కరోజే కాకుండా ప్రతి రోజు మండల స్థాయి అధికారులు ప్రజల సమస్యలు వినతుల రూపంలో తీసుకొని పరిష్కారం చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి :అనూష

విశాలాంధ్ర-కొండపి : ప్రతి మహిళ క్యాన్సర్ పట్ల తగిన అవగాహన కలిగి ఉండాలని పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సిహెచ్ అనూష తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలకు సోమవారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అనూష అవగాహన కల్పించారు. 35 సంవత్సరాలు దాటిన మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంటున్నారు. తొలి దశలోనే గుర్తించి సరైన వైద్యం తీసుకుంటే క్యాన్సర్ అనే మహమ్మారి బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. మానసిక ఒత్తిడి లేకుండా, సరైన



ఆహారము తీసుకుని వైద్య పరీక్షలు చేయించుకుంటూ క్యాన్సర్ బారిన పడకుండా జీవించవచ్చు అని తెలిపారు. సరైన జీవనశైలి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి మండల విద్యాశాఖ అధికారిని సురేఖ, అంగన్వాడి సిడిపిఓ మాధవి లత, సూపర్వైజర్లు విక్టోరియా రాణి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వినియోగదారుల ఓటర్ల జాబితా విడుదల

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి మండలం నీటి వినియోగదారుల ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు తహసీల్దార్ కే రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబితా ను యద్దనపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద, పూనూరు ,యనమదల గ్రామ సచివాలయాల వద్ద ఓటర్లకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో ,లేవో సరి చూసుకోవాలని తెలిపారు. సంబంధిత ఓటర్ల జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 11 ,12 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయం వద్ద తెలియజేయాలని అన్నారు. 13వ తేదీ అభ్యంతరాలను పరిశీలించి తుది జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పూజలు

విశాలాంధ్ర - అద్దంకి : కార్తీక సోమవారం పురస్కరించుకొని మండలంలోని మణికేశ్వరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. కార్తీక సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండే మహిళలు స్వామివారికి కుటుంబ సమేతంగా దీపారాధనలు చేశారు. మోదేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు భక్తులకు పులిహోర ప్రసాదం అందజేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర - బల్లికురవ : రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో బల్లికురవ ఎంపీపీ స్కూల్లో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసిన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సెక్రటరీ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 11 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా పనిచేశారన్నారు.విద్య రంగంలో విప్లవత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యం కోటేశ్వర రావు,కార్యదర్శి యం సాంబశివరావు,డి మహేంద్ర,స్కూల్ హెచ్ ఎం.పి కోమలి,షేక్ నజీమ్,విద్యా కమిటీ సభ్యులు సుకన్య,మల్లేష్వరి,సిహెచ్ రాంబాబులు పాల్గొన్నారు.

అపరాల పంటలు సాగు చేసుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : పొగాకు ప్రత్యామ్నాయ పంటలుగా అపరాలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ రైతులకు సూచించారు. సోమవారం నాగులపాడు, వెంకటాపురం గ్రామాలలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, ధరలు ఉన్నాయని అందరూ పొగాకు సాగుపై దృష్టి పెడుతున్నారని దీనివలన ధరలు పతనమై నష్టాలు చవిచూడాల్సి వస్తుందని అన్నారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, మొక్కజొన్న పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పాలసీ అమలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చట్టాలు అమలు చేయాలని పెండింగ్ ఉన్న క్లైమ్‌లను పరిష్కారం చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ భవన నిర్మాణ కార్మికులతో కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి రోజురోజుకీ మరింత అధ్వానంగా ఉందని రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఏర్పడిందన్నారు. భవన నిర్మాణాలనే నమ్ముకుని జీవిస్తున్న వేలాది మంది కార్మిక కుటుంబాలు ఇసుక లేనందున ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిమెంటు, ఇనుము, కలప, ఎలక్ట్రికల్, పెయింట్స్ గృహోపకరణాల పైన వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాన్నారు. దీనివలన నిర్మాణ యజమానులు పనులు చేయించుటకు ఆసక్తి చూపించకపోవడంపై కార్మికులకు పనులు కష్టతరంగా మారాయన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం గెలిస్తే అందరికీ ఉచితంగా ఇసుక ఇచ్చే విధంగా పాలసీ మారుస్తామని భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునః ప్రారంభించి కార్మికులు అందరినీ ఆదుకుంటామని ఇచ్చిన హామీలు గుర్తు చేశారు. జిల్లా విస్తీర్ణతలో ఎక్కువ భాగం ఇసుక ఉన్నప్పటికీ నిర్మాణ యజమానులు ఇసుకను కొనే పరిస్థితి లేదన్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక రూ.7 వేల నుంచి రూ. 9 వేల వరకు ఒక లారీ ఇసుక రూ.20 వేల నుంచి రూ.23 వేల వరకు ధర ఉందని పేర్కొన్నారు. ఇసుకపై సీనరేజీ ఇతర ఫీజులు అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మిక సంఘాలు, ప్రతినిధులు, ప్రధాన సమస్యలను పరిశీలించి భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని వీటితో పాటు ప్రధానమైన డిమాండ్లు నేరవేర్చాలని జిల్లా కలెక్టర్‌ని కోరామన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును వెంటనే పు:న ప్రారంభించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 42 వేల క్లైములను పరిష్కరించాలని కార్మిక సంక్షేమ బోర్డు నుంచి గతంలో దారి మళ్లించిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం పని భద్రత కల్పించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, షేక్ కరీముల్లా, మామిడిబత్తుల అశోక్, సన్నమూరి శ్రీనివాసరావు , భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు పసుమర్తి యోనా, పేరలి సుభాని, కే శ్రీనివాసరావు, ఎం.కృష్ణారెడ్డి, టి.మల్లికార్జునరావు, దేవిరెడ్డి సుబ్బారావు, గొర్ల దుర్గాప్రసాద్, ఏడుకొండలు, సురేష్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలపై అధికారులు దృష్టి సారించాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పీజీఆర్ఎస్ అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు మా సమస్యలు పరిష్కరించండి అంటూ అర్జీల ద్వారా కలెక్టర్‌ను వేడుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 150 అర్జీల ద్వారా తమ సమస్యలను విజ్ఞప్తి చేశారు. అర్జీదారులకు సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ చెప్పారు. అర్జీదారులకు మేలు జరిగేలా అధికారులు పనిచేయాలన్నారు. వారిని తరచూ కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. అన్ని మండలాలలో ల్యాండ్ బ్యాంక్, ఖాళీ భూముల వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు విచారించాలని ఆయన సూచించారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్‌లో ఉండరాదని తహసీల్దార్లను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారుల నిర్లిప్తత ఉండరాదన్నారు. గడువు తీరినప్పటికి అర్జీలు పెండింగ్‌లో ఉంటే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నీటి తీరువా పన్నులు వసూలు చేసే బాధ్యత తహసీల్దార్లపై ఉందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో పన్నుల వసూలు చేయకపోవడంపై ఆరా తీశారు. నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్మశానవాటికలో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం లోని దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న స్మశానవాటికలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా స్మశానం శిథిలావస్థకు చేరుకుని పార్థివ దేహానికి అంతిమ సంస్కారం చేయడానికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. విషయాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దృష్టికి స్థానిక టీడీపీ నాయకులు తీసుకుని వెళ్లి అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. సత్వరమే స్పందించిన శాసన సభ్యులు నిధులు మంజూరు చేసారు టీడీపీ నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, పృథ్వి లలిత మోహన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ క్రీడాకారుడు వెంకటరావుకు సత్కారం

విశాలాంధ్ర - రేపల్లె : అంతర్జాతీయ క్రీడాకారుడుగా చిన్న కుగ్రామంలో జన్మించిన గుంటూరు వెంకట్రావు శ్రమ ఫలితంగా దేశానికి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని ఇది ఎంతో మనకు గర్వకారణం అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు టి. కృష్ణ ప్రసాద్ అన్నారు. రేపల్లె నియోజకవర్గం, నగరం మండలం, బెల్లంవారిపాలెం గ్రామానికి చెందిన గుంటూరు వెంకట్రావ్ ఇటీవల మలేషియా లో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ మాస్టర్ అథ్లెటిక్స్ లలో హై జంప్ నందు గోల్డ్ మెడల్, ట్రిపుల్ జంప్ పోటీలలో కాంస్య పతకం సాధించి స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారుడి గుంటూరు వెంకట్రావు ను.లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు టీడీపి సీనియర్ నాయకులు అనగాని శివ ప్రసాద్ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఎం భాస్కరరావు, నగరం మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు,బెల్లంవారిపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.